WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 64 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | ఆదివారం 12 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM




### క్రీడలే వారధి.. భారత్-న్యూజిలాండ్ మధ్య

## శతాబ్దపు క్రీడా సంబంధాలు

- క్రీడలు దేశాల మధ్య శక్తిమంతమైన వారధిగా పనిచేస్తాయన్న ప్రధాని మోదీ
- న్యూజిలాండ్‌తో శతాబ్దపు క్రీడా సంబంధాలను గుర్తు చేసుకున్న ప్రధాని
- ఆక్లాండ్‌లో న్యూజిలాండ్ ప్రధానితో కలిసి స్పోర్టింగ్ షోకేస్‌లో పాల్గొన్న మోదీ
- ఆస్ట్రేలియాతోనూ క్రీడా సహకారం కోసం ప్రత్యేక రోడ్‌మ్యాప్ ప్రారంభం



### తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్

# కారిడార్లు

- హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, ముంబయికి బుల్లెట్ ట్రైన్స్ : అశ్వినీ వైష్ణవ్
- హెచ్ఐసీసీలో 'వికసిత్ భారత్-2047లో సాంకేతికతపాత్ర' అంశంపై సదస్సు
- తెలంగాణకు 3 బుల్లెట్ ట్రైన్ కారిడార్లు మంజూరు చేశామన్న అశ్వినీ వైష్ణవ్
- హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, ముంబయికి బుల్లెట్ ట్రైన్ కారిడార్లు

హైదరాబాద్

తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా దేశ సమగ్రాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టితో పనిచేస్తున్నారని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో 'వికసిత్ - మిగతా3లో

## కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ

# సూచనలే పాటిస్తాం



- కిలాడీల కమిటీ సూచనలు పాటించం
- కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం
- ప్రాజెక్టులోని 3 బ్యారేజీల్లో నీరు నింపకూడదని ఎన్డీఎస్ఏ తెలిపిందని వెల్లడి
- గేట్లు ఎత్తకుండా మూసివేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని వ్యాఖ్య

హైదరాబాద్

కాళేశ్వరంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బ్యారేజీల్లో నీరు నింపకూడదని ఎన్డీఎస్ఏ తెలిపిందని, ఆ నివేదిక మేరకే కమిటీ వేసి బ్యారేజీల పునరుద్ధరణకు యత్నిస్తామని తెలిపారు. బ్యారేజీలు పునరుద్ధరించే వరకు గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్డీఎస్ఏ ఆదేశించిందని, ఒకవేళ గేట్లు ఎత్తకుండా మూసివేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని, గేట్లు దించకుండా అక్కడ నీళ్లు లిఫ్ట్ చేయడం కుదరదని తెలిపారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరానికి శ్రీపాద ఎల్లంపల్లి గుండెకాయ అయితే మేడిగడ్డ వెన్నెముక రేవంత్‌రెడ్డి తెలిపారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణం భారమవుతుందని గతంలోనే ఇంజినీర్లు చెప్పారని, నాడు భారమవుతుందని చెప్పిన ఇంజినీర్లే ఇప్పుడు - మిగతా3లో



### ఏది వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

- ఏది యుద్ధాలు చేసినా గెలిచేది సైనికులేనన్న రాజ్‌నాథ్
- విశాఖలో ఐఎన్ఎస్ మహేంద్రగిరి నౌకాదళంలోకి ప్రవేశం
- సంప్రదాయ, ఆధునిక సైనిక శక్తి మధ్య సమతుల్యం అవసరం
- యుద్ధనౌకల నిర్మాణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు
- 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'తో ప్రపంచ హబ్‌గా భారత్

### వియత్నాంలో ఘోర ప్రమాదం..

- ఏపీ, తెలంగాణ వాసులతో వెళుతున్న బోట్ మునక...
- 15 మంది మృతి
- వియత్నాంలో భారత పర్యాటకులతో వెళుతున్న స్పీడ్‌బోట్ బోల్తా
- ప్రమాదంలో గాయపడిన పలువురి పరిస్థితి విషమం
- ఫు క్వాక్ దీవి సమీపంలో అదుపుతప్పిన పడవ
- రంగంలోకి దిగిన భారత ఎంబసీ.. సహాయక చర్యలు ముమ్మరం





### కేసీఆర్‌కు హరీశ్‌రావు

## ఒక రక్షణ కవచం

- పార్టీ మార్పుల గురించి రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది
- రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం
- రేవంత్‌రెడ్డి పార్టీ మార్పుల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని హితవు
- శీలపరీక్ష పెట్టాల్సింది హరీశ్ రావుకు కాదని, రేవంత్ రెడ్డికి
- నీటిని ఎత్తిపోసేది లేదని సీఎం, మంత్రి ఉత్తమ్ తెలివితక్కువ మాటలు మాట్లాడుతున్నారు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ఏడు సీట్లు కూడా రావని, ప్రజలు ఆ పార్టీని బొంద పెట్టడం ఖాయమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వేలో కూడా స్పష్టంగా బీఆర్ఎస్‌కు 78 సీట్లు వస్తాయని స్పష్టంగా తేలిందన్నారు. బీఆర్ఎస్‌ను మొలకెత్తనివ్వబోనన్న రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని లేదా అసెంబ్లీ రద్దు చేసి మొత్తం ఎన్నికలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. కనీసం ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలచే రాజీనామా - మిగతా3లో

### తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థకు

# గ్రీన్ సిగ్నల్

- రాష్ట్రంలో మూడో డిస్కం సేవలు
- టీజీఆర్‌పీడీసీఎల్‌కు లైసెన్స్‌ను జారీచేసిన విద్యుత్ నియంత్రణ మండలి
- యథావిధిగానే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలని కమిషన్ ఆదేశం
- ఆస్తులు, అప్పులు సంస్థకు బదిలీ
- ఎవరికీ నష్టం కలగకుండా తగిన ఏర్పాట్లు
- నాలుగు నెలల తర్వాత వ్యాపార కార్యకలాపాలు



హైదరాబాద్

తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్‌పీడీసీఎల్)కు విద్యుత్ నియంత్రణ మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈఆర్‌సీ ఆదేశాలతో రాష్ట్రంలో మూడో డిస్కం సేవలు అందుబాటులోకి వచ్చాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్?ను యథావిధిగా కొనసాగించాలని, మోటర్లకు మీటర్లు బిగించవద్దు అని కమిషన్ ఆదేశించింది. ఉద్యోగుల హక్కులు, సీనియారిటీ, పెన్షన్, రిజర్వేషన్ రోస్టర్, పదోన్నతి అవకాశాలకు ఎలాంటి నష్టం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రంలో మూడో డిస్కం ఆవిర్భవించింది. - మిగతా3లో

### ఈ నెల 14న తెలంగాణ వ్యాప్తంగా కళాశాలల బంద్


- ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విషయంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందన్న ఏబీవీపీ
- వీటిపై ఆధారపడి 20 లక్షల మంది విద్యార్థులు చదుకుంటున్నారని వెల్లడి
- ప్రభుత్వం, ప్రైవేట్ కాలేజీలు కలిసి విద్యార్థులను మోసం చేస్తున్నాయని మండిపాటు






### రామ మందిర నిర్మాణ పనులన్నీ జులై 30నాటికి పూర్తవుతాయి

- రామమందిర నిర్మాణ పనులపై కీలక వ్యాఖ్యలు చేసిన కమిటీ ఛైర్మన్
- జులై 30 నాటికి ప్రధాన ఆలయ నిర్మాణ పనులు పూర్తవుతాయని వెల్లడించిన నృపేంద్ర



### న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లకుకోర్టు నోటీసులు

కొత్త ఎయిర్‌ఫోర్స్‌వన్‌పై కథనాలే కారణం

# శేరిలింగంపల్లిలో ఎస్ఐఆర్-2026 గణనపై ఆకస్మిక తనిఖీ





జేపీ నగర్, దీప్తిశ్రీ నగర్, మై హోమ్ అబ్రా, ఫార్చ్యూన్ టవర్స్ ప్రాంతాల్లో పరిశీలన
గడువులోగా వంద శాతం ఖచ్చితత్వంతో గణన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, జూలై 11:**

శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్-2026 ప్రత్యేక సారాంశ సవరణ గణన ప్రక్రియ పురోగతిని శేరిలింగంపల్లి ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నోడల్ అధికారులు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో గణన ప్రక్రియను పరిశీలించారు. తనిఖీలో భాగంగా జేపీ నగర్, దీప్తిశ్రీ నగర్, మాదాపూర్ ప్రాంతాలతో పాటు మై హోమ్ అబ్రా, ఫార్చ్యూన్ టవర్స్ ప్రాంతాలను సందర్శించి ఇంటింటా జరుగుతున్న గణన తీరును పరిశీలించారు. ప్రజల నుంచి వివరాలు సేకరిస్తున్న బీఎల్ఓల పనితీరును సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా నారాయణ్ అమిత్ ఐఏఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న వేగాన్ని తగ్గించకుండా గణన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నోడల్ అధికారులు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని, నిర్ణీత గడువులోగా ఎలాంటి లోపాలు లేకుండా వంద శాతం ఖచ్చితత్వంతో గణన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, అర్హులైన ప్రతి ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్-2026 గణన ప్రక్రియను పారదర్శకంగా, సమగ్రంగా పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

# భారతీయ సంస్కృతిని విశ్వ వ్యాప్తం చేస్తున్న శ్రీ రాగ రమ్య వ్యవస్థాపకురాలు రమ్యానాయుడు



**తెలుగు జ్యోతి జులై 11 హైదరాబాదు :**

కళాకారులు భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మిక తత్వాన్ని విశ్వ వ్యాప్తంగా చేస్తున్నారని హాస్య బ్రహ్మ సీనియర్ జర్నలిస్టు శంకర్ నారాయణ అన్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో రమ్యా నాయుడు ఆధ్వర్యంలో రాగ రమ్య సంస్థ నిర్వహించిన సంగీత నృత్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరు తెలుగు రాష్ట్రాల నుండి 160 మంది చిన్నారులు పాల్గొని తమ నృత్య ప్రదర్శనలతో చూపరులను ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన హాస్యబ్రహ్మ శంకరనారాయణ మాట్లాడుతూ కళాకారులు చేసే ప్రదర్శనల ద్వారానే దేశభక్తి పెంపొందించి ప్రపంచంలోనే ప్రఖ్యాత పేరును రాణిస్తున్నామని కొనియాడారు. కళాకారులు భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మిక తత్వాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్నారని అభినందించారు.రాగ రమ్య సంస్థ గత 8 సంవత్సరాలలో 400 కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించారని అందులో 150 ఆధ్యాత్మిక కళా కార్యక్రమాలను ప్రముఖ పుణ్య క్షేత్రాలయిన తిరుపతి, కాణిపాకం, శ్రీశైలం, కాళహస్తి, స్వర్ణగిరి దేవాలయాల్లో నిర్వహించడం ఎంతో అద్భుతమన్నారు.రాష్ట్ర మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, ఎక్స్ లెన్సీ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేషనల్ కో ఆర్డినేటర్ కదిరి వెంకట రమణా రావు మాట్లాడుతూతాను శ్రీ రాగ రమ్య సంస్థ స్థాపించినప్పటి నుంచి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్నానని, కళా కారుల ప్రతిభను గుర్తించి వారిని సత్కరించడం జరిగిందని అన్నారు. శ్రీ రాగ రమ్య సంస్థ చక్కటి అభిరుచిగల కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నరసింహులు శిష్యరికంలో నెమలికి నేర్పిన నడకలివే భరతనాట్య ప్రదర్శన అందరిని మంత్రముగ్ధులను చేసింది. సంగీత నృత్య గురువులు శిరీషా దేవి, సుప్రజ, నాగ జ్యోతి లలితా కామేశ్వరి, కవిత రాజ్యలక్ష్మి, నరసింహులు అనిత, రాధికా అశోక్, మేఘన ప్రణవి, ఉమాశ్రీ, గురు శరవణ, చందులు అతిథులుగా పాల్గొనడమే కాకుండా తమ శిష్యబృందాల చేత అందరినీ ఆకట్టుకునే ప్రదర్శనలు చేయడం విశేషంగా ఆకట్టుకున్నదని శ్రీ రాగ రమ్య వ్యవస్థాపకురాలు రమ్యానాయుడు అన్నారు.

# మియాపూర్ లో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం..

**తెలుగుజ్యోతి, మియాపూర్ జులై 11:**

మియాపూర్ ప్రగతి ఎంక్లేవ్ లో ప్రగతి కళా మండపం లో ఆదివారం 12 వ తేది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకూ ప్రసాద్ స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రముఖ వైద్యులచే ఉచితం గా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నారు. దీనిలో స్త్రీలు, పురుషులకు అవసరమగు వైద్య పరీక్షలు చేయించుకోవాల్సింది గా నిర్వాహకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు కోరుచున్నారు.



# విశాల్ పెరిఫెరల్స్ ఆధ్వర్యంలో 'బియాండ్ ది స్పాట్‌లైట్' ఘన ప్రారంభం




**తెలుగు జ్యోతి జూలై 11 హైదరాబాద్:**

ప్రముఖ టెక్నాలజీ రిటైల్ సంస్థ విశాల్ పెరిఫెరల్స్ ఆధ్వర్యంలో "బియాండ్ ది స్పాట్‌లైట్" పేరుతో టెక్నాలజీ, ఆవిష్కరణలు మరియు డిజిటల్ క్రియేటర్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు, కొరియోగ్రాఫర్, జాతీయ స్థాయి నృత్య పోటీ విజేత సల్మాన్ యూసఫ్ ఖాన్ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన ప్రముఖులు, విజయవంతమైన వ్యాపారవేత్తలు, క్రీడాకారులు, డిజిటల్ క్రియేటర్లు మరియు వివిధ రంగాల విశిష్ట వ్యక్తులతో "బియాండ్ ది స్పాట్‌లైట్" పేరుతో పోడ్‌కాస్ట్‌ను నిర్వహించనున్నారు. ఈ పోడ్‌కాస్ట్‌ను రిజ్ కలెక్టివ్ నిర్మిస్తోంది. ప్రారంభ వేడుకకు పెద్ద సంఖ్యలో డిజిటల్ క్రియేటర్లు, టెక్నాలజీ అభిమానులు మరియు ఆహ్వానితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన క్రియేటర్లను సన్మానించి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా టెక్నాలజీ, సృజనాత్మకత, డిజిటల్ కంటెంట్ సృష్టి మరియు యువ ప్రతిభకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది

# మాజీ ఏఎంసీ డైరెక్టర్ నరసింహారెడ్డి తండ్రి ఆసిరెడ్డి మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి**

**తెలుగు జ్యోతి న్యూస్,,,**

వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్ కుర్దు గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ నరసింహారెడ్డి తండ్రి ఆసిరెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న వికారాబాద్ మాజీ శాసనసభ సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ శనివారం గ్రామానికి వెళ్లి వారి నివాసంలో ఆసిరెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నరసింహారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ ఆనంద్, ఆసిరెడ్డి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం, మనోబలం కుటుంబ సభ్యులకు కలగాలని ప్రార్థించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రజల సుఖదుఃఖాల్లో భాగస్వామిగా ఉండడం తన బాధ్యత అని పేర్కొన్న డాక్టర్ ఆనంద్, ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన రాకతో కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పడం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురి చేసింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# తక్కువ భూమున్న రైతుకు కూడా కేజీలలో యూరియా



గ్రామ వ్యవసాయ సహాయకుడు నూక భగవత్ కుమార్

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

కొర్లకోట గ్రామంలో చీమలవలస రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు యూరియా మరియు డిఏపి ఎరువులు పంపిణీ చేయడం జరిగింది. వచ్చిన రైతులందరికీ క్రమ సంఖ్యలో కూర్చోబెట్టి వారికి అన్ని సౌకర్యాలను కల్పించి ఎటువంటి ఇబ్బంది కలగకుండా నూతనంగా అమలుపరిచిన ఎరువులు పంపిణీ విధానం గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. సెంట్లు లలో తక్కువ భూమున్న రైతుకు కూడా కేజీలలో యూరియా మరియు డిఏపి ఇచ్చేలా యాప్ను పునరుద్ధించడం జరిగిందని తధనుగుణంగా రైతులందరూ సహకరించి మీకు సరిపడే ఎరువును తీసుకొని వెళ్లగలరని తెలియజేయడం జరిగింది. అలాగే రైతులకు కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఉపయోగాల గురించి కూడా వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో చీమలవలస గ్రామ వ్యవసాయ సహాయకుడు నూక భగవత్ కుమార్ మరియు పిఎసిఎస్ సీఈవో చిగురుపల్లి వెంకట్రావు, సొసైటీ స్టాప్ గురుగుబెల్లి రామ్మోహన్ రావు, సిమ్మ మధు, హరి, అన్నపు గోవిందు మరియు కొర్లకోట గ్రామ రైతులు మరియు చీమలవలస గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# నేతాజీ నగర్ లో పర్యటించిన ఎమ్మార్వో..



- ఇంటి ఇంటికి తిరిగి ఓటర్ గా నమోదు చేయాలని కోరిన బేరీ రాశీచందర్ యాదవ్..

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 11:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ నమోదు ప్రక్రియ లో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బస్తీ లలో చాలా మంది నిరుపేదలు నివసిస్తున్నారు. కాబట్టి వారికి చదువు రాకపోవడంతో ఫారాలు నింపడం లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ కాలని అద్యక్షుడు బేరి రాశీచందర్ యాదవ్ అన్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఆయన కోరిక మేరకు
నేతాజీ నగర్ కాలనీలో ఓటర్ నమోదు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు శేరిలింగంపల్లి ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి కాలనీలో పర్యటించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి నమోదు చేయాలని బిఎల్ఎ, బిఎల్ఓ లకు వివరించారు. కాలనీ అధ్యక్షులు రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అధికారులు చొరవ తీసుకుని ప్రజలకు సహకరించాలని, ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తూ ఓట్లు గల్లంతు కాకుండా చూడాలన్నారు. అవసరమైతే అధికారుల ను పెంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అధికారి దీపక్ కుమార్, బి ఎల్ ఓ పరమేష్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, బుడగ జంగాల పంతం వెంకటేష్, పంతం శీను, నాగపురి నగేష్ యాదవ్, ఎండి జాఫర్, శివ యాదవ్, మరియు నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ సభ్యులు కాలనీ పెద్దలు మహిళా సోదరుల యోజన నాయకులు పాల్గొన్నారు ఓటు మన హక్కు ఓటు నమోదు కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించిన రామచందర్ యాదవ్.

# 290వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ద్వారంపూడి నాగిరెడ్డికి బాధ్యతలు

నియామక పత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్
పార్టీ బలోపేతమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయాలి -- కొలన్ హనుమంత్ రెడ్డి

**తెలుగు జ్యోతి న్యూస్**
**కుత్బుల్లాపూర్: జూలై 11**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 290వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన ద్వారంపూడి నాగిరెడ్డికి మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందరినీ కలుపుకొని సమన్వయంతో పనిచేస్తూ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్, పార్టీ నాయకులు, డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం తక్కువ ఖర్చుతో అందించాలి: ద్వారంపూడి నాగిరెడ్డి

ఐడీపీఎల్ చౌరస్తాలో రెండు నూతన ఆస్పత్రుల ప్రారంభం
ముఖ్య అతిథిగా పాల్గొన్న 290వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ద్వారంపూడి నాగిరెడ్డి

తెలుగు జ్యోతి న్యూస్ ఐడిపిఎల్ : జూలై 11





కుత్బుల్లాపూర్:ఐడీపీఎల్ చౌరస్తాలో డాక్టర్ పున్నం లోకేష్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ చందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలైట్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ హాస్పిటల్తో పాటు ప్రైమ్ విజన్ కేర్ ఐ హాస్పిటల్ను 290వ డివిజన్ (సుభాష్నగర్) కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్వారంపూడి నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ద్వారంపూడి నాగిరెడ్డి మాట్లాడుతూ, ఐడీపీఎల్ పరిసర ప్రాంతాల్లో అధిక సంఖ్యలో పేద, మధ్యతరగతి కుటుంబాలు నివసిస్తున్నాయని, వారికి ఈ రెండు ఆస్పత్రులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కంటి సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్సకు అవసరమైన ఆధునిక పరికరాలు అందుబాటులో ఉండటంతో కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం పొందే అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే ఫిజియోథెరపీ చికిత్సలకు అవసరమైన ఆధునిక పరికరాలతో తక్కువ ఛార్జీలకే సేవలు అందించేందుకు ముందుకొచ్చిన ఎలైట్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ పున్నం లోకేష్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పున్నం నాని, సాయి వర్మ, రాజు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ ఎస్సీ వాడలో అండర్ డ్రైనేజీ పనులకు ప్రారంభించిన సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి





తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి జూలై 11

కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వాడలో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు అండర్ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు పంచాయతీ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామాభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, ప్రజలకు అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎస్సీ వాడలో చాలా కాలంగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగప దతాయని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. గ్రామంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి పంచాయతీ కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ మల్లాపూర్ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వరూప, పంచాయతీ సెక్రెటరీ విక్రమ్ రెడ్డి, వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి, స్వాతి రాజేష్, వరుణ్ గౌడ్, ప్రశాంత్, నాయకులు పెంటారెడ్డి, పాపిరెడ్డి, దయానంద్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సుదర్శన్, పెద్ద నరసింహ, సుధాకర్, రాజు, నరసింహ, నవీన్, శ్రీశైలం, పద్మయ్య, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి హెచ్ఎండీఏ నుంచి రూ.100 కోట్ల నిధులు

: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి జులై 11





షాద్నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం హెచ్ఎండీఏ ద్వారా సుమారు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. శనివారం షాద్నగర్లోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నందిగామ--నర్సప్పగూడ డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.7.30 కోట్లు, లాల్పహాడ్--చౌదరిగూడ డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.7.50 కోట్లు, నందిగామలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే నందిగామ మండలంలో హై లెవల్ వంతెనల నిర్మాణానికి రూ.10 కోట్లు, ఉమ్మడి కొందుర్గు మండలంలో హై లెవల్ వంతెనల నిర్మాణానికి రూ.15 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నందిగామ, జిల్లేడు చౌదరిగూడ మండలాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లేడు చౌదరిగూడ మండలంలో ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, గ్రంథాలయం భవనాల నిర్మాణాలకు కూడా హెచ్ఎండీఏ నుంచి నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త మండలాలు ఏర్పాటు చేసినప్పటికీ, అవసరమైన ప్రభుత్వ భవనాలు నిర్మించలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడుతోందని చెప్పారు. త్వరలో మరిన్ని నిధులు కూడా తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛమైన ఓటరు జాబితాలే లక్ష్యంఈ సందర్భంగా ఓటరు జాబితాల ప్రత్యేక సవరణపై కూడా ఎమ్మెల్యే స్పందించారు. బోగస్ ఓట్లను పూర్తిగా తొలగించి స్వచ్ఛమైన ఓటరు జాబితాలను రూపొందించాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయిలో బీఎల్వోలు, బీఎల్ఏలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఫరూక్నగర్ మండలంలోని చౌలపల్లి, నందిగామ మండలంలోని మజీద్ మామిడిపల్లి, మొదల్లగూడ, నందిగామ కేంద్రం, కొత్తూరు ప్రాంతాల్లో బోగస్ ఓట్లు అధికంగా ఉన్నట్లు గుర్తించామని, వాటి తొలగింపునకు అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుమారస్వామి గౌడ్, చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, చేగూరు ఉపసర్పంచ్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వార్డు సభ్యుడు హైమద్ కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా బ్యూరో: వి. వెంకటేష్ చారి
తెలుగు జ్యోతి న్యూస్

వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్ కలాన్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు హైమద్ కుమారుడి వివాహం రెండు నెలల క్రితం జరిగినప్పటికీ, ఆ సమయంలో ఇతర కార్యక్రమాల కారణంగా అందుబాటులో లేకపోవడంతో వికారాబాద్ మాజీ శాసనసభ సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ శనివారం మోమిన్ కలాన్ గ్రామానికి వెళ్లి హైమద్ నివాసంలో నూతన వధూవరులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ మెతుకు ఆనంద్, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, ఐశ్వర్యసంపదలతో చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగించడం, వారి కుటుంబ శుభకార్యాల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని డాక్టర్ ఆనంద్ అన్నారు. ప్రజల సుఖదుఃఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తానని, రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబంతో ఆత్మీయ సంబంధాలు కొనసాగిస్తానని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్వయంగా ఇంటికి వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించడం పట్ల హైమద్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనారోగ్యంతో ఉన్న మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజుగుప్త అన్న నర్సింహులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా బ్యూరో: వి. వెంకటేష్ చారి
తెలుగు జ్యోతి న్యూస్

వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్ కలాన్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజుగుప్త అన్న నర్సింహులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వికారాబాద్ మాజీ శాసనసభ సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ శనివారం నర్సింహులు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.
ఈ సందర్భంగా నర్సింహుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న డాక్టర్ మెతుకు ఆనంద్, వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. త్వరగా పూర్తిగా కోలుకుని మామూలు జీవితంలోకి రావాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అవసరమైన సమయంలో తాను, పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులను పరామర్శించడం, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. ప్రజల సుఖదుఃఖాల్లో భాగస్వామ్యం కావడం తన ప్రజా జీవితంలో ముఖ్యమైన భాగమని, ప్రజల ఆశీర్వాదాలు, అభిమానమే తనకు గొప్ప బలమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల నర్సింహులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా మాజీ ఎమ్మెల్యే ఆత్మీయతను అభినందించారు.

## నందిగామ ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి: గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ,నందిగామ ఇన్చార్జి ఎంపీఓ చక్రధర్ గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి జులై 11



ఓటర్ జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు, బీఎల్వోలు సమన్వయంతో పనిచేయాలని నందిగామ మండల ఇన్చార్జి ఎంపీఓ చక్రధర్ గౌడ్ సూచించారు. శనివారం నందిగామ గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, అర్హులెవరూ ఓటు హక్కుకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం సహించేది లేదని, విధుల్లో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని చక్రధర్ గౌడ్ హెచ్చరించారు. ప్రతి దరఖాస్తును పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో డిప్యూటీ ఎమ్మార్వో పావని, పంచాయతీ కార్యదర్శి వై.వి. రాజు, సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యురాలు సరిత మురళి, కాంగ్రెస్ నాయకుడు శివగళ్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# మాన్సూన్ ఇచ్చే హెచ్చరిక: రేపటి సవాళ్లను తట్టుకునే నగరాల నిర్మాణం

**ప్రతి వర్షం మరింత తెలివైన పట్టణ ప్రణాళికకు ఒక పాఠంగా మారాలి**

తెలుగు జ్యోతి జూలై 11 హైద్రాబాద్ :



ప్రతి సంవత్సరం మాన్సూన్ రాకను ఆశతో స్వాగతిస్తాము. ఇది మండే ఎండల నుంచి ఉపశమనం కలిగిస్తుంది, జల వనరులను పునరుద్ధరిస్తుంది, దేశవ్యాప్తంగా వ్యవసాయానికి అండగా నిలుస్తుంది. అయితే, తన అనేక ప్రయోజనాలతో పాటు, వేగంగా అభివృద్ధి చెందుతున్న మన నగరాల్లో ఉన్న బలహీనతలను కూడా మాన్సూన్ బయటపెడుతుంది. ముంపునకు గురైన రహదారులు, నీటితో నిండిపోయిన కాలనీలు, అంతరాయం కలిగిన రవాణా వ్యవస్థలు, దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు ప్రతి వర్షాకాలంలో కనిపించే సాధారణ దృశ్యాలుగా మారాయి. ఈ సమస్యలు పదేపదే ఎదురవుతుండటం వల్ల పట్టణాభివృద్ధి అనేది ఇకపై నగరాలను విస్తరించడం మాత్రమే కాదని, మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా వాటిని సిద్ధం చేయడం కూడా అంతే ముఖ్యమని గుర్తు చేస్తున్నాయి.

**ప్రకృతికి అనుగుణంగా పట్టణాభివృద్ధి సాగాలి**

భారతదేశంలోని నగరాలు అసాధారణ వేగంతో విస్తరిస్తున్నాయి. కొత్త నివాస సముదాయాలు, వాణిజ్య కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రజా మౌలిక సదుపాయాలు పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చుతున్నాయి.అయితే, అభివృద్ధిని కేవలం ఎన్ని భవనాలు నిర్మించామో లేదా నగరాలు ఎంత వేగంగా విస్తరించాయో అన్న దానితో మాత్రమే కొలవలేము. భారీ వర్షాలు, వరదలు, తీవ్ర వాతావరణ పరిస్థితులకు మన నగరాలు ఎంత సమర్థంగా స్పందిస్తున్నాయో కూడా అభివృద్ధికి ప్రమాణంగా ఉండాలి.కొన్ని గంటల వర్షానికే రహదారులు నదుల్లా మారితే, అది కేవలం వాతావరణ సమస్య కాదు---అది పట్టణ ప్రణాళికలోని లోపానికి నిదర్శనం.

**వాతావరణ తట్టుకునే సామర్థ్యం పట్టణాభివృద్ధికి కేంద్రబిందువుగ్గా ఉండాలి**

వాతావరణ మార్పుల కారణంగా వాతావరణ పరిస్థితులు మరింత అనిశ్చితంగా మారుతున్నాయి. భారీ వర్షాలు తరచుగా కురుస్తుండగా, దీర్ఘకాలిక వేడి తరంగాలు కూడా దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రణాళిక మారాల్సిన అవసరం ఉంది.గత వర్షపాతం గణాంకాల ఆధారంగా కాకుండా, భవిష్యత్తులో సంభవించే భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ వ్యవస్థలను రూపొందించాలి. సహజ నీటి ప్రవాహ మార్గాలను ఆక్రమించకుండా పరిరక్షించాలి. చిత్తడి నేలలు, చెరువులు, సరస్సులు, పట్టణ అడవులను సంరక్షించాలి. ఇవి వరదల నుంచి నగరాలను కాపాడే సహజ రక్షణ కవచాలుగా పనిచేయడమే కాకుండా, స్థానిక వాతావరణాన్ని సమతుల్యం చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి.

ఈరోజే స్థిరమైన, తట్టుకునే మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టే నగరాలే రేపటి సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోగల

**అభివృద్ధికి ప్రకృతి అడ్డంకి కాదు**

వ్యవస్థలు నగరాలను మరింత బలంగా మారుస్తాయి. చెట్లు పట్టణాల్లో ఉష్ణోగ్రతలను తగ్గిస్తాయి. పచ్చని ప్రదేశాలు ప్రజారోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చిత్తడి నేలలు అదనపు వర్షపు నీటిని గ్రహిస్తాయి. జీవవైవిధ్యం దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వానికి దోహదపడుతుంది.ప్రకృతిని కాంక్రీటుతో పూర్తిగా భర్తీ చేయడం కాకుండా, సహజ వ్యవస్థలను పట్టణాభివృద్ధి పునాదుల్లోనే భాగంగా చేర్చాలి.ప్రకృతితో పోటీ పడే నగరాలు కాకుండా, ప్రకృతితో కలిసి అభివృద్ధి చెందే నగరాలే అత్యంత విజయవంతమైనవిగా నిలుస్తాయి. రేపటి సవాళ్లను ముందుగానే ఊహించే మౌలిక సదుపాయాలు అవసరంపట్టణ జనాభా నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో, నగరాల మౌలిక సదుపాయాలను దీర్ఘకాలిక దృష్టితో, భవిష్యత్ సవాళ్లను తట్టుకునేలా రూపొందించాలి.స్థిరమైన డ్రైనేజీ వ్యవస్థలు, వర్షపు నీటి సంరక్షణ, నీరు భూమిలోకి ఇంకేలా చేసే పారగమ్య రహదారులు (గ్రావతీఎముఎశ్రీవ ్ఖుజవవఎవత్ం), వాతావరణానికి అనుగుణంగా రూపొందించిన భవనాలు, సమర్థవంతమైన ప్రజా రవాణా వ్యవస్థలు, పునరుత్పాదక ఇంధన పరిష్కారాలు ప్రతి అభివృద్ధి ప్రాజెక్టులో సాధారణ అంశాలుగా మారాలి.సాంకేతికత అపారమైన అవకాశాలను ఇస్తుంది.ఈరోజు అవసరాలను మాత్రమే దృష్టిలో పెట్టుకొని, రేపటి వాతావరణ ప్రమాదాలను విస్మరించి నిర్మాణాలు చేపడితే, భవిష్యత్తులో మరింత తీవ్రమైన సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది.

**ప్రతి నగరానికి హృదయం ప్రజలే**

పట్టణాభివృద్ధి యొక్క అసలు లక్ష్యం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే.భారీ వర్షాలు వచ్చినప్పుడు కూడా తమ కాలనీలు సురక్షితంగా ఉంటాయనే, అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలు సజావుగా సాగుతాయనే, మారుతున్న కాలావస్థలోనూ సౌకర్యవంతమైన జీవనం సాగించగలమనే నమ్మకం ప్రతి పౌరుడికి ఉండాలి.చక్కగా ప్రణాళికాబద్ధంగా రూపొందించిన నివాస ప్రాంతాలు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయి. సమాజంలో పరస్పర అనుబంధాలను బలోపేతం చేస్తాయి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను మరింత సమర్థంగా నిలబెడతాయి. ప్రజా ఉద్యానవనాలు, పార్కులు, విశాలమైన బహిరంగ ప్రదేశాలు, స్థిరమైన మౌలిక సదుపాయాలు---ఇవన్నీ కలిసి ప్రజలు గర్వంగా నివసించే నగరాలను నిర్మిస్తాయి. ప్రజల జీవన నాణ్యతను పెంపొందించడంతో పాటు పర్యావరణ భద్రతను కూడా బలోపేతం చేసినప్పుడే అభివృద్ధి నిజమైన విజయాన్ని సాధిస్తుంది.

అందిస్తుంది. అయితే, అది దూరదృష్టితో కూడిన ప్రణాళిక మరియు పర్యావరణ బాధ్యతతో కలిసినప్పుడే అత్యుత్తమ ఫలితాలను

**ఉమ్మడి బాధ్యత**

వాతావరణ మార్పులను తట్టుకునే నగరాల నిర్మాణం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు.పట్టణ ప్రణాళిక నిపుణులు, వాస్తుశిల్పులు, నిర్మాణ సంస్థలు, వ్యాపార సంస్థలు, పర్యావరణ నిపుణులు, పౌరులు---ప్రతి ఒక్కరూ స్థిరమైన సమాజాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి.పచ్చదనాన్ని పరిరక్షించడం నుంచి డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడం వరకు, బాధ్యతాయుతమైన నిర్మాణాలను ప్రోత్సహించడం నుంచి పర్యావరణ అనుకూల అభివృద్ధిని అమలు చేయడం వరకు తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్తుకు మరింత సన్నద్ధమైన నగరాల నిర్మాణానికి దోహదపడుతుంది. స్థిరమైన పట్టణాభివృద్ధికి పరస్పర సహకారమే అత్యంత బలమైన పునాది.

**భవిష్యత్తు వైపు**

ప్రతి సంవత్సరం మాన్సూన్ మనకు ఒక విషయాన్ని గుర్తు చేస్తుంది---ప్రకృతి చెప్పేదే చివరి మాట.

తీవ్ర వాతావరణ పరిస్థితులను ఊహించని అంతరాయాలుగా చూడకుండా, మన నగరాల ప్రణాళిక మరియు నిర్వహణను పునఃపరిశీలించే అవకాశంగా భావించాలి.

ఆధునికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందినవిగా మాత్రమే కాకుండా, పర్యావరణపరంగా దృఢంగా ఉండే, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం కలిగిన పట్టణాలను నిర్మించేందుకు భారతదేశానికి గొప్ప అవకాశం ఉంది.

నా అభిప్రాయం ప్రకారం, పట్టణాభివృద్ధి విజయాన్ని మనం నిర్మించిన భవనాల ఎత్తుతో కాకుండా, మనం నిర్మించిన సమాజాల బలం, స్థిరత్వం మరియు సుస్థిరతతో కొలవాలి.

**రచయిత అభిప్రాయం**

ఈ వ్యాసంలో, ఫారెస్ట్ నేషన్ సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శరత్ నలమోతు వాతావరణ మార్పులను తట్టుకునే పట్టణాభివృద్ధి, సుస్థిర మౌలిక సదుపాయాలు, ప్రకృతి ఆధారిత పరిష్కారాల ద్వారా బలమైన, భవిష్యత్తుకు సిద్ధమైన సమాజాలను నిర్మించాల్సిన అత్యవసర అవసరంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు

# చెత్తను ఆపండి.. గ్రామాలను రక్షించండి: డంపింగ్ యార్డ్ రద్దు వరకు పోరాటం కొనసాగుతుంది



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 11

సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పోరాటం మరింత ఉధృతమైంది. డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన సభలో కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ పూర్తిగా రద్దయ్యే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.ఈ ప్రాంతంలోనే పుట్టి, పెరిగి, చదివిన తాను గ్రామ ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు కోసం చివరి వరకు పోరాడుతానని అన్నారు. అవసరమైతే ప్రాణాలు పణంగా పెట్టేందుకైనా సిద్ధమేనని పేర్కొన్నారు. )డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమానికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని వర్గాలు కలిసి వస్తే రైతు కండువాలతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని, లేకుంటే రాజకీయ పార్టీలు తమ తమ కండువాలతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తాయని చెప్పారు.మహిళలు ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలని, రాణి రుద్రమ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చెత్తను అడ్డుకునేందుకు మహిళలు చీపుర్లు పట్టి ఉద్యమంలో పాల్గొనాలని కోరారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటాయని, పిల్లల భవిష్యత్తుపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు వేలాది చెత్త వాహనాలు ఈ ప్రాంతానికి వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ ఉద్యమానికి బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య మద్దతు ప్రకటించగా, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వడ్డే





బాలయ్య,పాల్గొన్నారు.కార్యక్రమంలో వైర్యాన్‌పల్లి సర్పంచ్ శివ నాయక్, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, రెడ్యా నాయక్, నరేందర్ రెడ్డి, బాబురాజ్, రాందాస్ నాయక్, గోపాల్ నాయక్, బిచ్చు నాయక్, వడ్డే మల్లేష్, సంతోష్ నాయక్, భాస్కర్ నాయక్, జ్యోతి నాయక్, గూని మహేష్, వడ్డే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్‌లో ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్నారు: పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జులై 11

కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.షాద్‌నగర్‌లోని కాకతీయ ప్రైవేట్ పాఠశాలలో శనివారం నిర్వహించిన రెండో రోజు రిలే నిరాహార దీక్షను బీజేవైఎం నాయకుడు వంశీకృష్ణ పండ్లు అందించి విరమింపజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, జీఓ 641 అమలును వ్యతిరేకిస్తూ తాను నిరంతరం సిద్ధాపూర్ ప్రాంతాన్ని సందర్శిస్తున్నానని తెలిపారు.శుక్రవారం మహిళలతో కలిసి సిద్ధాపూర్‌కు వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారని చెప్పారు. అక్కడి పరిస్థితులను చూస్తుంటే ప్రత్యేక ఎమర్జెన్సీ అమలులో ఉన్నట్లుగా అనిపిస్తోందని వ్యాఖ్యానించారు.తాను చేపడుతున్నది నిరవధిక రిలే నిరాహార దీక్ష మాత్రమేనని, ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేశారు. దీనిపై ఎలాంటి అపోహలు సృష్టించవద్దని కోరారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనకు మంచి మిత్రుడేనని, వ్యక్తిగతంగా ఆయనపై ఎలాంటి విభేదాలు లేవని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం సహజమని, వ్యక్తిగత విమర్శలకు తాను దూరంగా ఉంటానని చెప్పారు.ఇటీవల తనను కేఏ పాల్‌తో పోల్చిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, కేఏ పాల్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని, అలాంటి వ్యక్తితో పోల్చడాన్ని తాను తప్పుగా భావించడం లేదన్నారు. అలాగే ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలు కూడా ఆవేశంలో వచ్చినవిగా భావిస్తున్నానని తెలిపారు. డంపింగ్ యార్డ్ అంశంలో ప్రజల తరపున తన పోరాటం కొనసాగుతుందని, సిద్ధాపూర్ ప్రజల హక్కుల కోసం చివరి వరకు నిలబడతానని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# సైబరాబాద్‌లో బైక్ దొంగల ముఠా గుట్టురట్టు

**ఆరుగురు అరెస్ట్.. 14 ద్విచక్ర వాహనాల స్వాధీనం.. రూ. 8.75 లక్షల ఆస్తి రికవరీ**

రామచంద్రపురం, జూలై 11: తెలుగు జ్యోతి



త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో వరుసగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 8.75 లక్షల విలువైన 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కోర్వెల్ గ్రామానికి చెందిన యెర్వుల నవీన్ (25) స్విగ్గీ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మాస్టర్ కీ సహాయంతో హైదరాబాద్, కూకట్‌పల్లి, చందానగర్, మియాపూర్, కొండాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పార్కింగ్‌లో ఉన్న బైక్‌లను చోరీ చేసి విక్రయించేవాడు. నవీన్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడి వద్ద నుంచి మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతడి వాంగ్మూలం ఆధారంగా మల్లేష్, సాజిద్, ఇబ్రహీం, బుడుగు రాజు, నవీన్ అనే మరో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి మరో 11 బైక్‌లను రికవరీ చేశారు. మొత్తంగా ఆరుగురు నిందితుల నుంచి 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వాహనాలు హైదరాబాద్ నగరంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన చోరీ కేసులకు సంబంధించినవిగా గుర్తించారు.

ఈ కేసును రామచంద్రపురం ఏసీపీ సీహెచ్.వై. శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో పోలీసులు ఛేదించారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# "డి.ఎల్.డబ్ల్యు లెదర్స్ షోరూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్





నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 11

సిఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి నిజాంపేట్ లో ఎస్.ఏ.రహమాన్, డాక్టర్ ఎస్.కె. ఆర్. జంషీట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "డి.ఎల్.డబ్ల్యు లెదర్స్" షోరూం ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ యజమానులకు శుభాకాంక్షలు తెలుపు భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి షో రూమ్ లో మరిన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు మేకల వెంకటేష్, రవి కిరణ్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సాంబశివరెడ్డి, దండుగల స్వామి, సన్నీ, మధు, బిక్షపతి, చంద్రయ్య, ముత్యాలు, సలీం తదితరులు పాల్గొన్నారు.

# 273వ డివిజన్ అధ్యక్షులు కోటపాటి మురళికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు







నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 11

సీఎంసీ సర్కిల్ పరిధిలోని నిజాంపేట్ 273వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటపాటి మురళి జన్మదినం సందర్భంగా బాచుపల్లి రేణుక ఎల్లమ్మ గుడి కమిటీ హాల్ లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కోటపాటి మురళి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ ఆయన ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు పొందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగులూరు శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు కులం రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శులు రావూరి మల్లేశ్వరరావు, బైరి ప్రశాంత్ గౌడ్, ప్రగతి నగర్ 276 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి( తాతిరెడ్డి), కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా మేడ శ్రీనివాస్, గూడూరు మురళి కృష్ణ, పర్వతినేని ఆంజనేయ ప్రశాంత్ రెడ్డి, ఆది రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు

# సదాశివపేట లోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాలను మండల విద్యాధికారి ఆకస్మికంగా సందర్శించారు.

**మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల స్టోర్ రూమ్ ,బాలికల మరుగుదొడ్లు ,నీటి సౌకర్యాలను పరిశీలించారు.**

తెలుగు జ్యోతి న్యూస్ 11 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.







సంగారెడ్డి జిల్లా ,సదాశివపేట మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో మండల విద్యాధికారి ఎన్ శంకర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన శీ నాణ్యత, వంటశాల, స్టోర్ రూమ్, బాలికల మరుగుదొడ్లు, విద్యార్థులతో మాట్లాడి వారి పఠన లేఖన నైపుణ్యాలను పరీక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల అభ్యాసన స్థాయిలు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన నాణ్యత మెరుగుదలకు సూచనలు చేశారు,.

## ఆర్‌సీ పురంలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఐటీ ఉద్యోగి మృతి

పటాన్‌చెరు, జూలై 11: తెలుగు జ్యోతి

సంగారెడ్డి జిల్లా ఆర్‌సీ పురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్-65 ప్రధాన రహదారిపై ఉన్న స్నేహ లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్స్ ఎదుట శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 23 ఏళ్ల ఐటీ ఉద్యోగి అక్కడికక్కడే తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తకోట జగదీష్ (23) తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్‌సైకిల్‌పై లింగంపల్లి నుంచి పటాన్‌చెరు వైపు వెళ్తుండగా, ముందుగా వెళు న్న గుర్తు తెలియని కారు ఒక్కసారిగా ఎడమవైపు మలుపు తిరిగింది. దీంతో జగదీష్ బైక్ అదుపుతప్పి కారును ఢీకొట్టాడు. ఆ ప్రభావంతో రోడ్డుపై పడిపోయిన అతనిపై వెనుక నుంచి వస్తున్న హెచ్ ఆర్ 67బీ 4284 నంబర్ గల లారీ ఎక్కిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల సహాయంతో జగదీష్‌ను బీరంగూడలోని పనాసియా మెరిడియన్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఆర్‌సీ పురం పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని కారు కోసం గాలింపు చేపట్టి, ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మోమిన్ కలాన్‌లో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుపై వివాదం.. అర్హులకు న్యాయం చేయాలని వడ్ల వెంకటేశం చారి డిమాండ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి:



వికారాబాద్ జిల్లా మోమిన్ కలాన్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గ్రామానికి మొత్తం 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. అయితే ఇప్పటికీ కొంతమంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం ప్రారంభించకపోయినా, ఆ ఇళ్లను రద్దు చేసి అర్హులైన నిరుపేదలకు కేటాయించడంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.బీఆర్ఎస్ నాయకుడు వడ్ల వెంకటేశం చారి మాట్లాడుతూ, ఇల్లు నిర్మించుకొని లబ్ధిదారులను గుర్తించి వారి కేటాయింపులను రద్దు చేసి, గ్రామసభల్లో దరఖాస్తు చేసుకుని అర్హత సాధించిన నిజమైన నిరుపేదలకు వెంటనే ఇళ్లను కేటాయించాలని కోరారు. ఈ విషయంలో ఎంపీడీవో స్వయంగా గ్రామంలో పరిశీలన నిర్వహించి వాస్తవాలను గుర్తించి అర్హులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే, ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా అనేక హామీలను అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పారదర్శకత లోపించిందని, రాజకీయ పలుకుబడి ఉన్నవారికి ప్రాధాన్యం ఇచ్చి నిజమైన పేదలను పక్కన పెడుతున్నారని ఆరోపించారు.గ్రామస్థాయిలో కొందరు నాయకులు, అధికారుల సహకారంతో అర్హుల ఎంపికలో అక్రమాలకు పాల్పడుతున్నారని, దీనిపై ప్రశ్నించే వారిని బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అందువల్ల జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి, పూర్తి విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## భారతీయ జనతా పార్టీ స్టేట్ టీచర్ సెల్ కో కన్వీనర్ గా సుమన్ రావులి

నిజాంపేట్ తెలుగు జ్యోతి నిది జులై 11



నిజాంపేట్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సుమన్ రావు భారతీయ జనతా పార్టీ టీచర్స్ సెల్ అధ్యక్షుడిగా భారతీయ జనతా పార్టీ నియమించింది. సుమన్ రావుభారతీయ జనతా పార్టీలో గతంలో విద్యార్థి పరిషత్ ఏబీవీపీలో ఎన్నో విద్యార్థి ఉద్యమాలను ముందుండి నడిపించడం జరిగిందని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మల్కాజిగిరి పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ గాపార్టీలో వివిధ బాధ్యతలో పనిచేసిన అనుభవం ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన అనుభవం ఉండడంతో సుమన్ రావు కు ఈ గౌరవం దక్కింది. వారు మాట్లాడుతూ పార్టీ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తానని కార్యకర్తలను నాయకులను కలుపుకొని ముందుకు వెళ్తానని. పార్టీ ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా పనిచేస్తానని తెలంగాణలో కాషాయ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేస్తానని వారు మాట్లాడడం జరిగింది.ఈ నియమకానికి సహకరించినటువంటి పార్టీ పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## కొండాపూర్( ఎస్ ఐ ఆర్) ప్రక్రియను పరిశీలించిన తాసిల్దార్ అశోక్.

తెలుగు జ్యోతి న్యూస్ 11 జులై
కొండాపూర్ ప్రతినిధి.



కొండాపూర్ ,మండలం గొల్లపల్లి గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ (ఎస్ ఐ ఆర్ )ప్రక్రియను కొండాపూర్ తాసిల్దార్ అశోక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటి పౌరలను నమోదు తీరును తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు చేయల అయ్యేలా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇమామ్ నగర్ లో భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ పోచమ్మ విగ్రహ ప్రతిష్ట.

**వేడుకలకు హాజరైన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.**
**ఆలయ అభివృద్ధికి రూపాయలు 50 వేల విరాళం.**
**కౌన్సిలర్ పావని పరమేష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం.**

తెలుగు జ్యోతి న్యూస్ 11 జులై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



సంగారెడ్డి జిల్లా జిన్నారం పురపాలక పరిధిలోని ఇమామ్ నగర్ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూపాయలు 50 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ పావని పరమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక చైతన్యం, సామాజిక ఐక్యత పెంపొందించడంలో దేవాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులోనూ ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కౌన్సిలర్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, బిజెపి మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, నాయకులు మహేష్ యాదవ్, పూజారి రాజు, సురభి కుమార్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి,, హుస్సేన్, మహేష్ యాదవ్, కత్తుల రమేష్, ఖదీర్ ,ఆది రామకృష్ణ, నరేందర్ ,నాగరాజు యాదవ్, రాములు, మంద రమేష్, విష్ణు రాకేష్ ,సత్యనారాయణ, శ్రీకాంత్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసరెడ్డి, గోపాల్ ,శ్రీకాంత్ ,నవీన్ ,శ్రీశైలం, భాస్కర్ ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అర్ధరాత్రి అమీన్పూర్‌లో మద్యం మాఫియా రాజ్యం..!

**రాత్రి ఒంటి గంట దాటినా బెల్ట్ షాపుల జోరు.. చట్టం నిద్రలో.. అధికారులు మౌనంలో..!**
**పెద్దచెరువు కట్టపై యథేచ్ఛగా మద్యం విక్రయాలు.. ఒక్కో బాటిల్‌పై రూ.100-150 అదనపు వసూళ్లు.. చర్యలు ఎక్కడ..?**

అమీన్పూర్, జూలై 12: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్



సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ పెద్దచెరువు కట్ట ప్రాంతంలో అర్ధరాత్రి దాటినా అక్రమ బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం వైన్ షాపులు రాత్రి 10 గంటలకే మూతపడాల్సి ఉండగా, పెద్దచెరువు కట్ట పరిసరాల్లో మాత్రం రాత్రి ఒంటి గంట దాటినా మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, అర్ధరాత్రి సమయంలో బెల్ట్ షాపుల వద్దకు వెళ్లి తలుపు తడితే చాలు మద్యం సీసాలు అందిస్తున్నారని చెబుతున్నారు. అంతేకాదు, రాత్రి వేళల్లో మద్యం కొనుగోలు చేసే వారి నుంచి ఒక్కో క్వార్టర్ బాటిల్, బీర్‌పై రూ.100 నుంచి రూ.150 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం వల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలగడమే కాకుండా, వినియోగదారులపై కూడా భారంగా మారిందని పేర్కొంటున్నారు.ఈ అక్రమ విక్రయాల కారణంగా పెద్దచెరువు కట్ట ప్రాంతంలో అర్ధరాత్రి వేళ మందుబాబుల సంచారం పెరిగిందని స్థానికులు వాపోతున్నారు. మద్యం సేవించి రోడ్లపై గుంపులుగా తిరగడం, గొడవలు సృష్టించడం, అసభ్యంగా ప్రవర్తించడం వల్ల మహిళలు, వృద్ధులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. కొందరు యువకులు, కూలీలు సులభంగా మద్యం లభిస్తుండటంతో సంపాదించిన డబ్బంతా మద్యానికే ఖర్చు చేస్తూ కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందుల్లోకి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ బెల్ట్ షాపులను ప్రశ్నించిన స్థానికులను కొందరు నిర్వాహకులు బెదిరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. "మాకు అధికారుల అండ ఉంది... ఏడాది పొడవునా ఇలాగే వ్యాపారం కొనసాగుతుంది" అంటూ దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత బహిరంగంగా అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల నుంచి కేవలం అప్పుడప్పుడు తనిఖీలు మాత్రమే జరుగుతున్నాయని, శాశ్వత చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పెద్దచెరువు కట్ట ప్రాంతంలో కొనసాగుతున్న ఈ అక్రమ దందాపై జిల్లా ఉన్నతాధికారులు, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి టాస్క్‌ఫోర్స్‌తో ఆకస్మిక దాడులు నిర్వహించాలని, బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రాత్రివేళల్లో అక్రమంగా మద్యం విక్రయాలు సాగకుండా కఠిన నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు..

**ప్రతి రైతుకు, ప్రతి పొలానికి అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది**
**గతేడాదితో పోలిస్తే రెట్టింపు యూరియా విక్రయాలు**
**54,805 మంది రైతులు ఇప్పటికే యూరియా కొనుగోలు**
**ఫెర్టిలైజర్ సప్లై యాప్‌తో పారదర్శక సరఫరా**
**స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యేక సహాయం**



**మచిలీపట్నం:** జిల్లాలో యూరియా కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి రైతుకు, ప్రతి మడికి, ప్రతి పొలానికి అవసరమైనంత యూరియాను అందించే బాధ్యతను ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో ఆయన యూరియా లభ్యత, సరఫరా వ్యవస్థపై వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని తెలిపారు. గత ఏడాది జూన్ నెలాఖరు నాటికి జిల్లాలో 4,732 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని, ఈ ఏడాది అదే కాలానికి ఇప్పటికే 10,088 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే దాదాపు రెట్టింపు స్థాయిలో యూరియా పంపిణీ జరిగిందని చెప్పారు.ఇప్పటివరకు జిల్లాలో 54,805 మంది రైతులు యూరియాను కొనుగోలు చేశారని, జిల్లాలో తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు అవసరానికి మించి ముందుగానే కొనుగోలు చేయకుండా, అందరికీ సమానంగా యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఫెర్టిలైజర్ సప్లై యాప్‌ను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ యాప్ అమలుకు రాష్ట్రంలో కృష్ణా, కాకినాడ జిల్లాలను పైలట్ జిల్లాలుగా ఎంపిక చేశారని చెప్పారు. కొత్త వ్యవస్థ ప్రారంభంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైనా, వాటిని వెంటనే కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం యూరియా సరఫరా ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, అప్పుడప్పుడు సర్వర్ నెమ్మదించడం వంటి స్వల్ప సమస్యలు మినహా ఎలాంటి ఇబ్బందులు లేవని వివరించారు.స్మార్ట్‌ఫోన్ లేని రైతులు కూడా ఇబ్బంది పడకుండా ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రత్యేక సహాయ కేంద్రాలు (హెల్ప్‌డెస్క్‌లు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతుల తరఫున యాప్‌లో బుకింగ్ చేయించే ఏర్పాట్లు చేశామని, రైతుల సొంత మొబైల్ లేదా అందుబాటులో ఉన్న స్మార్ట్‌ఫోన్ ద్వారా కూడా నమోదు చేసే అవకాశం కల్పించామని చెప్పారు. స్మార్ట్‌ఫోన్ లేకపోవడం లేదా నిరక్షరాస్యత కారణంగా ఏ రైతుకూ యూరియా అందక ఇబ్బంది పడిన ఘటన తమ దృష్టికి రాలేదన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి జ్యోతి రామణి, మార్క్‌ఫెడ్ డిఎం మురళీ కిషోర్, అగ్రికల్చర్ ఆఫీసర్ శాంతి పాల్గొన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే హరీష్ రావు పై పోటీ చేస్తా సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు జగ్గారెడ్డి.

తెలుగు జ్యోతి న్యూస్ 11 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.




సంగారెడ్డి జిల్లా, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వాక్యాలు చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి నుంచి నేను పోటీ చేయను. సంగారెడ్డిలో నా భార్య తూర్పు నిర్మల పోటీ చేస్తుంది, కానీ ఎన్నికల్లో నేను పోటీ చేయను అనడం లేదు, పార్టీ ఆలోచన బట్టి నేను నడుచుకుంటా అధిష్టానం ఆదేశిస్తే హరీష్ రావు పై పోటీ చేస్తా అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ శాసనసభ్యులు తూర్పు జయప్రకాష్ రెడ్డి అన్నారు

## పటాన్చెరువు నియోజకవర్గ స్థాయి బి ఆర్ ఎస్ పార్టీ సమావేశం

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.**

తెలుగు జ్యోతి న్యూస్ 11 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



తేదీ 12 జులై బిఆర్ ఎస్ పటాన్చెరువు నియోజకవర్గస్థాయి సమావేశం తేదీ 12బి 7బి2026 నా ఉదయం 9.30 గంటలకు( జి ఎం ఆర్ కన్వెన్షన్ )హాల్లో సమావేశం కలదు..ఈ సమావేశానికి తన్నీరు హరీష్ రావు సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు, శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. కావున పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి బిఆర్ ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పటాన్చెరు నియోజకవర్గంలో ని మండలాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు, బూతు కన్వీనర్లు, రాష్ట్ర ,జిల్లా స్థాయి నాయకులు, హాజరై సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి చేస్తున్నాం. జై తెలంగాణబి జై హరీష్ అన్న జై జై కేసీఆర్బి కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి.బి జై భారత్.

## శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ : కవ్వంపల్లి

**రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో బీమా కలిగి ఉండి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు చెక్కుల పంపి ణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై బాధిత కుటుంబాలకు బీమా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు బీమాసంస్థలు అందించే సాయం కొంత మేరకు ఆర్థిక భరోసానిస్తాయన్నారు. శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ బీమా పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. "ప్రతి ఒక్కరూ జీవిత బీమా, ఆరోగ్య బీమా వంటి పాలసీలు తీసుకోవాలని, నెలకు కొంత మొత్తం కట్టి భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు అండగా ఉంటోందని చెప్పారు. ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వం కలిసి పని చేస్తేనే పేదలకు నిజమైన సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ మండల మేనేజర్, సిబ్బందితోపాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మామిడి రాజు, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, రావికంటి భాగ్యలక్ష్మి, నేరెళ్ల విజయ్ గౌడ్, తీగల భాగ్యలత-నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన బూత్ స్థాయి అధికారిపై క్రమశిక్షణా చర్యలు

**బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్.**

**బద్వేలు :** 124-బద్వేల్ (ఎస్సి) అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గోపవరం మండలం, పోలింగ్ కేంద్రం నెం. 265, యన్.రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి. గుర్రప్ప, గ్రామ రెవెన్యూ అధికారిగా సర్ -2026 కార్యక్రమంలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించబడింది. అనగా, ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేయడం, 2002 నాటికి అర్హులైన వారి వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేయించడం, అలాగే వాటిని బూత్ లెవెల్ యాప్‌లో ఆన్‌లైన్ చేయించడం వంటి విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారు. సంబంధిత అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ విధుల్లో ఎలాంటి మెరుగుదల కనబరచలేదు. భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున జిల్లా ఎన్నికల అధికారిడ జిల్లా కలెక్టర్, కడప పోలింగ్ కేంద్రం నెం. 265, యన్. రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి.గుర్రప్ప, గ్రామ రెవెన్యూ అధికారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టి, విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది. అందువల్ల, అందరు బూత్ స్థాయి అధికారులకు తెలియజేయునదేమనగా, భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఎవరు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, వారి పై సంబంధిత నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేయడమైనది.

## నా మొదటి ఆరు నెలల 6లక్షల జీతం.. హరీష్ అన్నకే...!!

**సిద్దిపేట :** సహాయం పొంది మరిచే ఈరోజుల్లో నాకు ఇంజనీరింగ్ సిటు ఇప్పించావు అందుకు నేను మీ ప్రజా సేవలో మీకు తోడువుతా అంటూ రోహిత్ కలసిన సందర్భం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని ఒక్క సారే ఉద్వేగాన్ని ఇచ్చింది.ఉన్నత చదువుల కోసం తాపత్రయ పడిన యువకుడికి ఇంజనీరింగ్ సిటు ఇప్పిచ్చినందుకు కృతజ్ఞత భావంతో తన మొదటి సంవత్సర ప్యాకేజి లో సగభాగం హరీష్ అన్నకే. సిద్దిపేట సేవా కార్యక్రమాలకు ఉడుత సాయం గా అందించాడు. రోహిత్ అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగి సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీనివాస్, వనిత కుమారుడు రోహిత్ కు విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ అండ్ టెక్నాలజీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ లో సిటు కావాలని గతం లో హరీష్ రావు కలసి కోరడం తో నాడు తాను ఒక్క ఫోన్ తో సిటు వచ్చింది సిటు ఇప్పించడంలో మాజీ మంత్రి హరీష్ రావు చేసిన సహాయం ను రోహిత్ గుర్తుంచుకొని ఇంజనీరింగ్ పూర్తి అనంతరం రిగల్ రెక్నర్డ్ అమెరికా బహుళ జాతి సంస్థ లో రోహిత్ ఉద్యోగం సాధించాడు. వార్షిక వేతనం రూ 12లక్షలు. దింతో తన చదువు కోసం సహాయాన్ని గుర్తు పెట్టుకొని మాజీ మంత్రి హరీష్ రావు మీద ఉన్న ప్రేమ కృతజ్ఞతభావంతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్ రావును కలిసి తన వార్షిక వేతనం లో సగం రూ 6లక్షలను మీకు..సమాజ సేవ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని విరాళం గా అందించారు.

# కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ సూచనలే పాటిస్తాం

-మొదటిపేజీ తరువాయి

సన్నాయినొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. ఆ ఇంజినీర్లను జైలుకు పంపనందువల్లే ఇవాళ ఇలా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. . అందుకే మంత్రి పదవి అడుగుతున్నారు : ప్రభుత్వం ముందు రెండు కమిటీలు ఉన్నాయని, ఒకటి కేంద్ర ప్రభుత్వం వేసిందయితే, మరొకటి కిలాడీ కమిటీ. అందులో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల సభ్యులని అన్నారు. బ్యారేజీల పునరుద్ధరణ అంశంలో ఎన్డీఎస్ఏ కమిటీ సూచనలు పాటించాలని నిర్ణయించాలని, కిలాడీల కమిటీ సూచనలు పాటించబోమని స్పష్టం చేశారు. మామ గుడిని మింగితే అల్లుడు గుడిలో లింగాన్ని మింగే రకమని, హరీశ్‌రావు లంచాలు బొక్కారని విమర్శించారు. కమీషన్లు వసూలు చేసిన సంగతి కేసీఆర్‌కు తెలియడం వల్లే ఏడాది పాటు మంత్రి పదవి ఇవ్వలేదని ఆరోపించారు. అందుకే 3 నెలలు మంత్రి పదవి ఇవ్వాలని హరీశ్‌రావు అడుగుతున్నారని, పాత కమీషన్లు రాబట్టుకునేందుకే మంత్రి పదవి అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.

### ఈటల కూడా అందులో చేరారు

ఆంధ్రా వాళ్ల మోచేతి నీళ్లు తాగి బతికే హరీశ్‌రావు బతుకు ఒక బతుకేనా అని నిలదీశారు. గురువు కళ్లలో ఆనందం కోసం నేను నీళ్లు వదిలాను అని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పట్టిసీమ కట్టిందే బీఆర్ఎస్ హయాంలో కదా?, పట్టిసీమ కట్టి 105 టీఎంసీలు తరలించినప్పుడు హరీశ్‌రావు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.



తెలివి తక్కువ మాటలు, అతితెలివి మాటలు మాట్లాడుతున్నారని, వాళ్లు బందిపోటు దొంగలకంటే ప్రమాదకరమని, ఇప్పుడు ఈటల కూడా అందులో చేరారని అన్నారు నీళ్లను ఎత్తిపోయాలని ఈటల రాజేందర్ కోరుతున్నారని, ప్రాజెక్టులను ఎన్డీఎస్ఏకు అప్పగిస్తామని, నీళ్లు ఎత్తిపోయాలని ఎన్డీఎస్ఏను కోరండని తెలిపారు. మేమయితే నీళ్లు ఎత్తిపోయమని, అలా చేస్తే భద్రాచలం మునుగుతుందని వెల్లడించారు.

### ఆ నీళ్లను ఎలా ఒడిసిపడతాం

ఎన్డీఎస్ఏ గతంలో ఎన్నడూ క్షేత్రస్థాయిలో పని చేయలేదని బీఆర్ఎస్ చెబుతోందని, 2021 సంవత్సరానికి ముందు ఎన్డీఎస్ఏ క్షేత్ర స్థాయిలో పని చేసేందుకు చట్టం లేదని తెలిపారు. ఆ తరువాత మేడిగడ్డను సందర్శించి అందులో నీటి నిల్వ సాధ్యం కాదని చెప్పిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల్లో నీరు నింపకూడదని తెలిపిందని అన్నారు. . ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ అనుమతి మేరకే బ్యారేజీల పునరుద్ధరణకు యత్నిస్తామని తెలిపారు. నీళ్లు పారుతున్నంత మాత్రాన వాటిని వినియోగించుకోలేమని అన్నారు. పారే నీళ్లను వినియోగించుకునేందుకే బ్యారేజీలు నిర్మించారని, ఇప్పుడు బ్యారేజీలే కుంగిపోతే ఆ నీళ్లను ఎలా ఒడిసిపడతామని ప్రశ్నించారు. మేడిగడ్డలో 5 టీఎంసీలు ఉంటేనే కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద నీటిని ఎత్తిపోయగలమని తెలిపారు. బ్యారేజీలు పునరుద్ధరించే వరకు గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్డీఎస్ఏ ఆదేశించిందని, ఒక వేళ గేట్లు ఎత్తకుండా మూసేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని, బ్యారేజీ గేట్లు దించకుండా అక్కడ నీళ్లు లిఫ్ట్ చేయడం కుదరదని వెల్లడించారు.

"నీళ్లను ఎత్తిపోయాలని ఈటల రాజేందర్ కోరుతున్నారు. ప్రాజెక్టులను ఎన్డీఎస్ఏకు అప్పగిస్తాం.నీళ్లు ఎత్తిపోయాలని ఎన్డీఎస్ఏను కోరండి. మేం అయితే నీళ్లు ఎత్తిపోయం. అలా చేస్తే భద్రాచలం మునుగుతుంది. కమిటీని ఈటల రాజేందర్ కిలాడీల ఎన్డీఎస్ఏ వద్దకు తీసుకెళ్లి విజ్ఞప్తి చేయండి. గురువు కళ్లలో ఆనందం కోసం నేను నీళ్లు వదిలాను అని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. పట్టిసీమ కట్టిందే బీఆర్ఎస్ హయాంలో పట్టిసీమ కట్టి 105 టీఎంసీలు తరలించినప్పుడు హరీశ్‌రావు గాడిదలు కాస్తున్నారా?. తెలివితక్కువ మాటలు, అతితెలివి మాటలు మాట్లాడుతున్నారు. వాళ్లు బందిపోటు దొంగలకంటే ప్రమాదకరం. ఇప్పుడు ఈటల కూడా చేరారు"

# తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థకు గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్‌పీడీసీఎల్)కు విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) లైసెన్స్‌ను జారీచేసింది. తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్‌పీడీసీఎల్)కు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) విద్యుత్ పంపిణీ లైసెన్స్ మంజూరు చేసింది. ఉగాది పర్వదినం అయిన మార్చ్ 19న టీజీఆర్?పీడీసీఎల్ లైసెన్స్ కోసం టీజీఆర్సీకి దరఖాస్తు చేసింది. ఈ లైసెన్స్ దరఖాస్తు పై మే 29న ఈఆర్?సీ బహిరంగ విచారణ నిర్వహించింది. బహరంగ విచారణలో ఈఆర్?సీ రైతు సంఘాలు, ఉద్యోగ సంఘాలు, వినియోగదారుల సంస్థలు, విద్యుత్ రంగ నిపుణులు తమ అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి, అందిన అన్ని అభిప్రాయాలను అంశాల వారీగా పరిగణనలోకి తీసుకుని కమిషన్ తన ఉత్తర్వుల్లో సమాధానాలు ఇచ్చింది.

### నాలుగు నెలల తర్వాత వ్యాపార కార్యకలాపాలు

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొత్త డిస్కం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ, సంయుక్త రక్షిత తాగునీటి పథకాలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ), ప్రత్యేక పంపిణీ ట్రాన్స్ఫార్మర్ల ద్వారా విద్యుత్ పొందుతున్న మున్సిపల్ తాగునీటి కనెక్షన్లకు సేవలు అందిస్తుంది. ఈ ఉత్తర్వు తేదీ నుంచి నాలుగు నెలల తర్వాత టీజీఆర్‌పీడీసీఎల్ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభమవ్వాలని కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చట్టంలోని సెక్షన్ 131 ప్రకారం చట్టబద్ధమైన ట్రాన్స్ఫర్ స్కీమ్‌ను జారీ చేసిన తర్వాతే టీజీఆర్‌పీడీసీఎల్ లైసెన్స్ అమల్లోకి వస్తుంది.

### ఆస్తులు, అప్పులు బదిలీ

విద్యుత్ చట్టంలోని సెక్షన్ 18 ప్రకారం టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ దాఖలు చేసిన దరఖాస్తులను కూడా కమిషన్ ఆమోదించింది. టీజీఆర్‌పీడీసీఎల్ కార్యకలాపాలు ప్రారంభమైన తేదీ నుంచి బదిలీ అయ్యే వినియోగదారుల



వర్గాలను ఈ రెండు డిస్కంల పరిధి నుంచి తొలగిస్తూ వాటి లైసెన్సులను సవరించింది. మిగతా వినియోగదారులకు సేవలు అందించే బాధ్యతలు, భౌగోళిక పరిధిలో ఎలాంటి మార్పు ఉండదు.

మార్పిడి ప్రక్రియ సజావుగా జరిగేలా కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 131 ప్రకారం ట్రాన్స్ఫర్ స్కీమ్ జారీ చేసి సంబంధిత ఆస్తులు, అప్పులు, వినియోగదారులను టీజీఆర్‌పీడీసీఎల్‌కు బదిలీ చేయాల్సి ఉంటుంది. అయితే 2027–28 టారిఫ్ ప్రతిపాదనలను ఈ ఏడాది నవంబర్ 30లోపు సమర్పించాలి. ఉద్యోగుల హక్కులు, సీనియారిటీ, పెన్షన్, రిజర్వేషన్ రోస్టర్, పదోన్నతి అవకాశాలకు ఎలాంటి నష్టం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని కమిషన్ స్పష్టం చేసింది.

### ఇతర డిస్కంల మాదిరిగానే

రాష్ట్రంలోని వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపింది. భవిష్యత్తులోనూ ఈ విధానంలో ఎలాంటి మార్పు ఉండదని ఈఆర్?సీ స్పష్టం చేసింది. వ్యక్తిగత వ్యవసాయ పంప్సెట్లకు మీటర్లు ఏర్పాటు చేయబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా కమిషన్ ఉత్తర్వుల్లో నమోదు చేసింది. టీజీఆర్?పీడీసీఎల్ కూడా ఇతర డిస్కంల మాదిరిగానే టారిఫ్, సేవా ప్రమాణాలు, వినియోగదారుల హక్కులు, నివేదికల సమర్పణ తదితర అన్ని అంశాల్లో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి పర్యవేక్షణలో పనిచేస్తుంది. మార్పిడి ప్రక్రియను కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే ప్రజాహిత దృష్ట్యా మరిన్ని ఆదేశాలు జారీ చేస్తుంది.

## ఆరుగురిని చంపిన నిందితుడిని అప్పగించాలని ఆందోళన

# రూ.2 లక్షల రివార్డు ప్రకటించిన పోలీసులు

ఆరుగురు అమాయకుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్న నిందితుడు రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని మృతుల బంధువులు, స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు షాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట రహదారిపై బైఠాయించారు. దీంతో రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలన్నారు. పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యతో స్థానికులు వాగ్వాదానికి దిగారు.

### ప్రభుత్వం ఆదుకుంటుంది

పోలీసుల వైఖరిని ఖండిస్తూ స్థానికులు నినాదాలు చేశారు. రాజ్?కుమార్?ను వెంటనే అరెస్టు చేయకపోతే మరొకరి ప్రాణాలు తీసే అవకాశం ఇచ్చినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి షాబాద్ పీఎస్? వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ కేసులో ౼× రమేష్?ను సస్పెండ్? చేసినట్లు కలెక్టర్? తెలిపారు. దీంతోపాటు ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు.

### రూ.2 లక్షల రివార్డు

మరోవైపు నిందితుడిని పట్టుకునేందుకు 10 ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. రాజ్‌కుమార్ ఆచూకీ చెబితే రూ.2 లక్షలు ఇస్తామని పోలీసుల ప్రకటించారు. నిందితుడి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్న పోలీసులు రాజ్‌కుమార్ గురించి తెలిస్తే 8712665324కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆరుగురిని చంపి సెల్ఫ్ డ్రైవ్ రెంటల్ కారులో నిందితుడు పరారయ్యాడు. సాంకేతిక ఆధారాలు, సీసీ ఫుటేజ్, టోల్‌ప్లాజా వివరాల ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేశారు.

"షాబాద్‌లో జరిగిన ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్?గా తీసుకుంది. ఈ విషయం తెలిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి



దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరం. కేసు నమోదైన తర్వాత అధికారులు పట్టించుకోలేదని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎస్?ఐని సస్పెండ్ చేయడం జరిగింది. బాధ్యులైన వారికి చట్ట పరంగా శిక్షిస్తాం"– సి.నారాయణ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్

### నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆరుగురి హత్యల ఘటనపై స్పందించిన మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషితో ఫోన్‌లో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సీతక్క తెలిపారు.

## ఈ నెల 14న తెలంగాణ వ్యాప్తంగా కళాశాలల బంద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై తెలంగాణ ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని ఏబీవీపీ విమర్శించింది. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లలో జరుగుతున్న ఆలస్యాలను నిరసిస్తూ ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు పిలుపునిస్తున్నట్టు ఏబీవీపీ ప్రకటించింది. వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు ఈ ప్రకటన చేశారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని రాంబాబు తెలిపారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు విడుదల చేయకపోవడంతో రూ. 11 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రతి సంవత్సరం 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, వేల మంది సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీలు, ప్రభుత్వం కలిసి విద్యార్థులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కేంద్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు మదూరి సందీప్ రావు, జూపల్లి దీపిక, ఆరిపెల్లి సుజిత్, బెల్లం కార్తీక్, వేల్పుల రాజ్‌కుమార్, గుగులోత్ నవీన్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు హరీశ్‌రావు ఒక రక్షణ కవచం

-మొదటిపేజీ తరువాయి

చేయించి ఉపఎన్నికలకు సిద్ధం కావాలని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ తయారు చేసిన సైనికుడు, ఆయనకు రక్షణ కవచంగా ఉన్న నాయకుడు హరీశ్ రావుపై పుకార్లు కొత్త కాదని వ్యాఖ్యానించారు. హరీశ్ రావు చాలా సార్లు స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. శీలపరీక్ష పెట్టాల్సింది హరీశ్ రావుకు కాదని, రేవంత్ రెడ్డికి అని కేటీఆర్ అన్నారు. ఢిల్లీ వెళ్లి ఉదయం కాంగ్రెస్, రాత్రికి బీజేపీ కాళ్లు పట్టుకునే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. పార్టీ మారే విషయమై రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మేలని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద యథాతథ స్థితి కొనసాగిస్తూనే కన్నెపల్లి వద్ద నీటిని ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజనీర్ల సంఘం కూడా స్పష్టంగా చెప్పినప్పటికీ రేవంత్ రెడ్డికి భేషజాలు అడ్డు వస్తున్నాయని ఆక్షేపించారు.

### భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం

నీటిని ఎత్తిపోసేది లేదని సీఎం, మంత్రి ఉత్తమ్ తెలివితక్కువ మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అన్నారం, సుందిళ్లలో గ్రౌటింగ్ అయిపోయిందని ఇంజినీర్లు చెప్తున్నారని కేటీఆర్ తెలిపారు. నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, గోదావరి బేసిన్?లోని జలాశయాలు అన్నీ నింపవచ్చని పేర్కొన్నారు. 2022 లో 247 టీఎంసీల వరద తట్టుకొని మేడిగడ్డ ఆనకట్ట మేటిగడ్డ అని నిరూపించిందని, భద్రాచలం మునిగిపోతుందని సీఎం భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

### సీఎం ట్యూషన్ చెప్పించుకోవాలి

కన్నెపల్లిలో పంపులు పూర్తి సిద్ధంగా ఉన్నా, ముఖ్యమంత్రి మాత్రం దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇంజినీర్లతో సీఎం కనీసం ఒక్క సారైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. సీఎం చెప్పినట్లు నీరు లేకపోతే దిగువన ఏపీ పట్టిసీమ నుంచి ఎలా ఎత్తిపోస్తోందని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి ఏ మాత్రం అవగాహన లేదని, వరద జలాలను ఎత్తిపోయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు అని అంటున్నారని ఆక్షేపించారు. ఇంజినీర్లను పిలిపించుకొని సీఎం ట్యూషన్ చెప్పించుకోవాలని సూచించారు. భద్రాచలంకు ముంపు కాళేశ్వరంతో కాదు పోలవరంతో అన్నది రేవంత్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. పోలవరం గురించి మాట్లాడితే గురువుకు కోపం వస్తుందని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని విమర్శించారు.


### రైతులను ఇబ్బంది పెట్టవద్దు

సీఎం రేవంత్ రెడ్డి అతి తెలివితో సొంత ప్రాజెక్టులే నష్టమని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పరిజ్ఞానం ఉందా అని హరీశ్ రావును ముఖ్యమంత్రి అంటున్నారని మిడిమిడి జ్ఞానం ఎవరిదో అందరికీ అర్థం అవుతోందని వ్యాఖ్యనించారు. సీఎం వ్యవహారంతో దేవుళ్లే తల పట్టుకునే పరిస్థితి వచ్చిందన్న కేటీఆర్ అబద్ధాలు చెబితే రాముడికి కూడా కోపం వస్తుంది జాగ్రత్త అని సూచించారు. నీళ్లు ఎత్తిపోయాలని కోరిన వారా, రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న వారా, ఎవరు బుర్రతక్కువ వారో ప్రజలు చెప్పాలని కేటీఆర్ అడిగారు. 31 నెలలు అయినా హామీలు అమలు చేయలేని చేతగాని వ్యక్తిని ఏమనాలని ప్రశ్నించారు. దేవాదులలో కూడా పూర్తి సామర్థ్యంతో మోటార్లు నడపడం లేదన్న ఆయన బీఆర్ఎస్‌పై కోపం ఉంటే ఇష్టం వచ్చినట్లు తిట్టండి కానీ రైతులను ఇబ్బంది పెట్టవద్దని, వారి ఉసురు తీసుకోవద్దని అన్నారు. పంపులు ఆన్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీ, సీఎం చరిత్రహీనుడిగా, రైతుద్రోహిగా మిగిలిపోతారు జాగ్రత్త అని హెచ్చరించారు. కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ కక్షతో రుద్దుతున్న కరువు అని రైతుకు గుర్తించాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నీటి ఎత్తిపోత విషయంలో ప్రభుత్వ వ్యవహార శైలిపై నేతలతో కేసీఆర్ చర్చిస్తున్నారని, రెండు, మూడు రోజుల తర్వాత ఆలోచించి నిర్ణయం తీసుకుందామని అన్నారని కేటీఆర్ చెప్పారు.

### కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో ఉన్న 1400 కోట్లను అమరవీరులకు పంచాలన్న కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. తాను విన్న ప్రకారం ఇంకో పార్టీ గురించి మాట్లాడినట్లు ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరైతే ప్రాణాలు తీశారో? ఉసురు పోసుకున్నారో? ఆ పార్టీ కాంగ్రెస్ ఖాతాలో 3000 కోట్లు ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ముక్కు నేలకు రాసి చెంపలు వేసుకొని అమరులకు ఇచ్చి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నట్లు ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు




-మొదటిపేజీ తరువాయి

భారత్–2047లో సాంకేతికత పాత్ర' అనే సదస్సులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. తెలంగాణలో నాలుగు ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు కేంద్రం అనుమతి ఇచ్చిందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. వచ్చే ఏడాది ముంబయి – అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రారంభం కానుందన్న ఆయన కొత్తగా మంజూరు చేసిన 7 బుల్లెట్ ట్రైన్ కారిడార్లలో తెలంగాణకే మూడు ఇచ్చినట్లు చెప్పారు.

### రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పూర్తయింది

రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందయూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే ఇచ్చిందని, మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పూర్తయిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామని తెలిపారు. సికింద్రాబాద్, నాంపల్లి, ఖాజీపేట రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. "అత్యధిక బుల్లెట్ రైళ్లు హైదరాబాద్– చెన్నై, హైదరాబాద్–అమరావతి, హైదరాబాద్– పూణె, హైదరాబాద్ – బెంగళూరు, బెంగళూరు– చెన్నై మార్గాల్లో రానున్నాయి. ఇలాంటి మార్పు మన రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చివేస్తుంది. ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో రైల్వే అభివృద్ధి బడ్జెట్‌ను విస్తృతంగా పెంచారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైల్వే బడ్జెట్ కేవలం రూ.880 కోట్లు మాత్రమే ఉండేది. కానీ ఈరోజు ఒక్క తెలంగాణ రాష్ట్రానికే రూ.5,454 కోట్ల బడ్జెట్ లభిస్తోంది"

# గుండెపోటుతో మృతి చెందిన సింగర్ జానకి




ప్రముఖ గాయని ఎస్.జానకి(88) కన్నుమూశారు. వయోభారంతో ఇబ్బందిపడుతున్న ఈమె మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శనివారం(జూలై 11) సాయంత్రం గుండెపోటుతో మరణించారు. అమెరికాలో ఉంటున్న కుమారుడు కొన్నాళ్ల క్రితం చనిపోవడంతో మనోవేదనకు గురయ్యారు. ఆ బాధకి తోడు అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలోనే సినీ ప్రముఖులు నివాళి అర్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, రేపల్లె సమీపంలోని పల్లపట్ల గ్రామంలో 1938 ఏప్రిల్ 23న జన్మించారు. చిన్నతనం నుంచే సంగీతంపై మక్కువ పెంచుకుని, నాదస్వరం విద్వాంసుడు పైడిస్వామి వద్ద ప్రాథమిక పాఠాలు నేర్చుకున్నారు.

సినీ ప్రస్థానం: 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలయాత్తు' ద్వారా నేపథ్య గాయనిగా ప్రస్థానం ప్రారంభించారు. అదే ఏడాది 'ఎమ్మెల్యే' చిత్రంలో 'నీతియే జయమౌనురా' అనే పాట పాడారు. చిన్న పిల్లల గొంతు నుండి ముసలివారి వరకు ఏ వయసు పాత్రకైనా సరిపోయేలా తన స్వరంలో మార్పులు (ఎశీఅఎవ వీశీఐబశ్రీఖ్‌ఱశీఅ) చేయడం ఆమె ప్రత్యేకత.సంగీత ప్రయాణం: లెజండరీ గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంతో ఆమె పాడిన యుగళ గీతాలు భారతీయ సంగీత చరిత్రలో మైలురాళ్ళుగా నిలిచాయి. 17 భాషల్లో 50వేలకు పైగా పాటలు పాడారు ఎస్ జానకి.

**పురస్కారాలు**

జాతీయ అవార్డులు: ఉత్తమ నేపథ్య గాయనిగా 4 సార్లు జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 12 నంది అవార్డులతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాల నుండి 30కి పైగా అవార్డులు పొందారు. 1986లో కలైమామణి అవార్డు, 1997లో ఫిలింఫేర్, 2002లో అచీవర్ అవార్డు, 2005లో జేసుదాసు అవార్డులు ఆమెను వరించాయి. 2009లో మైసూర్ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. 2015లో సైమా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, 2017లో వేటూరి జీవిత సాఫల్య పురస్కారం ఆమెకు లభించాయి. మౌనపోరాటం చిత్రానికి సంగీత దర్శకత్వం వహించారు జానకి. పద్మభూషణ్ తిరస్కరణ: 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మభూషణ్' పురస్కారాన్ని, దక్షిణాది కళాకారులకు గుర్తింపు ఆలస్యంగా లభిస్తోందని నిరసిస్తూ ఆమె గౌరవపూర్వకంగా తిరస్కరించారు.

# అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు..

## 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ వైరల్!



అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. వేదికపై మాట్లాడిన నాగార్జున, అక్కినేని అభిమానుల సహనాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు. అఖిల్‌కు ఒక బ్లాక్‌బస్టర్ రావాలని ఇన్నేళ్లు ఎంతో ఓపికగా ఎదురు చూశారు. నాగచైతన్యకు 'తండేల్' లాంటి విజయం రావాలని ఎలా ఎదురుచూశారో, అదే ప్రేమతో అఖిల్ కోసం కూడా నిలబడ్డారు. మీ అందరికీ మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ ఎమోషనల్‌గా మాట్లాడారు. నాగార్జున తన ప్రసంగంలో నాగచైతన్య నటిస్తున్న 'తండేల్' చిత్రాన్ని ప్రస్తావించడం కూడా చర్చనీయాంశమైంది. అభిమానుల విశ్వాసం, సహనం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు అంటూ 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. 'ఏజెంట్' సినిమా తర్వాత దాదాపు మూడేళ్ల విరామం తీసుకున్న అఖిల్, ఈసారి కథ ఎంపికలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి దర్శకుడు మురళీకిషోర్ అబ్బూరు చెప్పిన 'లెనిన్' కథను ఎంచుకున్నారు. సినిమా కోసం తన లుక్, బాడీ లాంగ్వేజ్, నటనలో కూడా మార్పులు తీసుకువచ్చారు. ఆ కృషికి ఇప్పుడు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక అక్కినేని అభిమానులు కూడా మొదటి రోజు నుంచే సినిమాకు బలమైన మద్దతు అందించారు. అడ్వాన్స్ బుకింగ్స్, థియేటర్ల వద్ద కనిపించిన సందడి, సోషల్ మీడియాలో వస్తున్న స్పందన చూస్తుంటే అఖిల్‌కు చాలా కాలం తర్వాత ఒక మంచి కమర్షియల్ సక్సెస్ దక్కినట్లేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, ఇంటర్వెల్ ట్విస్ట్, క్లైమాక్స్ ఎమోషన్స్‌తో పాటు ఎస్. థమన్ అందించిన నేపథ్య సంగీతం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని రివ్యూలు చెబుతున్నాయి. ముఖ్యంగా అఖిల్ నటనలో వచ్చిన పరిణతి ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలిచిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# నాదీ అదే బాట



'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' సినిమాతో హీరోయిన్‌గా పరిచమైన తెలుగు అమ్మాయి శివానీ నగరం. మొదటి సినిమాతోనే ప్రేక్షకుల మనసులు దోచుకుంది. రెండో సినిమా 'లిటిల్ హార్ట్స్'తో సూపర్ హిట్ కొట్టేసింది. అందులో ఆమె పోషించిన కాత్యాయని పాత్ర బాగా హైలెట్ అయింది. ముచ్చటగా మూడో చిత్రం 'హే బలవంత్'లోనూ మెరిసి మరో విజయాన్ని అందుకున్న ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా శివానీ పంచుకున్న కార్‌వాన్ కబుర్లు ఇవి.. నేను పుట్టింది, పెరిగింది అంతా హైదరాబాద్‌లోనే. చిన్నప్పుడే కూచిపూడి నేర్చుకున్నాను. పెద్దాయ్యాక కొన్నిరోజులు కూచిపూడి డ్యాన్స్ టీచర్‌గా పనిచేశాను. సినిమాల్లోకి రాకమందు పాకెట్ మనీ కోసం నా తమ్ముడితో కలిసి హౌస్ ఈవెంట్లు, లైవ్ బ్యాండ్స్, బర్తడే పార్టీలు లాంటి ఈవెంట్లలో పాటలు పాడేదాన్ని. అలా వచ్చిన డబ్బును ఇద్దరం పంచుకునేవాళ్లం. నా మొదటి సినిమాలో పాట పాడాలనుకున్నా కుదరలేదు. నేనే నటించే సినిమాలో ఎప్పటికైనా ఓ గీతాన్ని ఆలపిస్తాను. ఈ మధ్య సోషల్‌మీడియాలో చాలామంది ఒక విషయాన్ని పూర్తిగా వినకుండానే జడ్జ్ చేస్తున్నారు. నా విషయంలోనూ అదే జరిగింది. ఓ ఇంటర్వ్యూలో ఆధ్యాత్మికత గురించి మాట్లాడుతూ.. కేదార్‌నాథ్, రామకోటి రాయడం, షిర్డీ, తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనం గురించి చెప్పుకొచ్చాను. శ్రీవారి దర్శనం విషయంలో నా అనుభూతిని పంచుకున్న తీరును అపార్థం చేసుకున్నారు. ఆ విషయంలో క్షమాపణలు కూడా చెప్పాను.

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. ఫొటోలు, సినిమా అప్‌డేట్లను షేర్ చేస్తుంటాను. ప్రకృతిని చూస్తే నన్ను నేను మర్చిపోతా. అందుకే తరుచూ రోడ్ ట్రిప్‌లకు వెళ్తుంటా. ఫంక్షన్లు, పండుగలకు చీరకట్టు, లెహంగాల్లో సంప్రదాయంగా తయారవుతాను.

'అంతర్గత' షార్ట్‌ఫిల్మ్‌తో నటిగా అడుగులు వేశాను. ఆ తర్వాత 'మిస్టర్ గర్ల్‌ఫ్రెండ్' వెబ్‌సిరీస్‌లోనూ నటించాను. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'లో అవకాశం ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో చూసి ఆడిషన్‌కు వెళ్లాను. స్నేహితురాలి పాత్ర కోసం వెళితే ఏకంగా హీరోయిన్‌నే చేశారు.

రెండో సినిమాకే అవార్డు రావడమనేది చాలా సంతోషించే విషయం. 2025 సంవత్సరానికి గాను ప్రదానం చేసిన 'కళావేదిక ఎన్టీయార్' అవార్డులలో ఏకంగా ఆరు పురస్కారాలు 'లిటిల్ హార్ట్స్' చిత్రమే గెలుచుకున్నది. అందులో నాకు ఉత్తమ నటి అవార్డు దక్కడం నా సినీ కెరీర్‌లో తొలిమెట్టుగా భావిస్తున్నాను.


తెలుగు అమ్మాయినే అయినా ఇతర భాషల్లోనూ సినిమాలు చేయాలనే కోరిక ఉంది. అందుకే తమిళంలో ఎంట్రీ ఇస్తున్నాను. శివరాజ్ కుమార్ లాంటి సీనియర్ యాక్టర్‌తో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది. గతంలో శ్రీదివ్య, అంజలి, బిందుమాధవి, ఆనంది లాంటి తెలుగమ్మాయిలు తమిళ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చున్నారు. నాదీ అదే బాట.



# 'ఆడుకున్నదిక్కడే' పాట రిలీజ్

కుటుంబ బంధాలు, మానవ సంబంధాల విలువలు ఆవిష్కరిస్తూ తీసిన సినిమా 'వెంకట్రామయ్య గారి తాలుకా'. ఈనెల 17న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీలోని మూడో పాట 'ఆడుకున్నదిక్కడే' లిరికల్ వీడియోని ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సినిమా మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పుడు విడుదల చేసిన ఆడుకున్నదిక్కడే పాట కూడా ప్రతి ఒక్కరిని హృదయానికి హత్తుకునేలా ఉంటుంది. కథలోని భావోద్వేగాలను ప్రతిబింబించే ఈ గీతం ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని టీమ్ చెప్పింది. దినేష్ కుమార్, దివిజ ప్రభాకర్ హీరోహీరోయిన్లుగా నటించారు. సతీష్ ఆవాల దర్శకుడు. కోమలి మహేందర్, తొట్టె సోమేష్ సారిపల్లి సంయుక్తంగా నిర్మించారు.

# డిసెంబర్‌లో 'ఇడుపు కాయితం'!




తెలంగాణ ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ, ప్రియదర్శి జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇడుపు కాయితం'. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వంశీరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై బన్నీవాసు, సుకుమార్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరుపుకుంది.'ఇడుపు కాయితం'సినిమా టైటిల్ నేపథ్యంగా సాగిన చర్చ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. టైటిల్ తోనే ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. అతి తక్కువ టైమ్ లో మరే చిత్రానికీ లేనంతగా ఈ సినిమా వార్తల్లో నిలిచింది. దీంతో ప్రేక్షకుల దృష్టిని ఈ సినిమా బాగా ఆకర్షిస్తోంది. సినిమా పూజా కార్యక్రమాల సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. "ఇడుపు కాయితం" త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ఈ సినిమాను డిసెంబర్ ఫస్ట్ వీక్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో దర్శక నిర్మాతలు షేర్ చేసుకోనున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223